# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

శనివారం, 11 జనవరి 2025




## నేడు నల్లగొండ జిల్లాలో డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నేడు నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించినన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉదయం 09.30 గంటలకు బేగంపేట నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి నాగార్జున సాగర్ కు బయలుదేరుతారు. నాగార్జున సాగర్ లోని ప్రాజెక్ట్ హాజ్ లో నిర్వహించే ఆదివాసీ నాయకుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు నాగార్జున సాగర్ నుంచి బయలుదేరి 1.45 గంటలకు బేగంపేటకు చేరుకుంటారు.



# ముక్కోటి శోభ..

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా...కిక్కిరిసిన ఆలయాలు

## ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ):
ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం లోని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి... ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. నియోజకవర్గంలోని సంగమ క్షేత్రమైన వాడపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం లో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, పట్టణంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి మందిరం, హౌసింగ్ బోర్డ్ లోని వెంకటేశ్వర దేవాలయం, ఈదులగూడా లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, దామరచర్ల వీర్లపాలెంలోని

మిగతా 2లో..



## విద్యా బోధనతో పాటు... పాఠశాల అభివృద్ధి కీ పాటుపడటం అభినందనీయం...!

– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ):
విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా.. తాము పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికి దాతలుగా మారి సొంత డబ్బులతో సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పై బెల్ట్ బ్యాడ్జీలు పంపిణీ చేసి, పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ గార్డెన్ ను సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల

మిగతా 2లో..

## దేవలమ్మ నగరంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి - లక్ష్మి దంపతులు

చౌటుప్పల్ జనవరి 9 ( ప్రజా జ్యోతి )
వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం భక్తులతో కిటకిలాడింది. శ్రీవారి దర్శనానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

మిగతా 2లో..



## డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల లిస్టును

# విడుదల చేయాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

## 5వ రోజు పలు ప్రజాసంఘాలు మద్దతు

నల్గొండ, జనవరి 10 (ప్రజా జ్యోతి)
డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పేర్లతో కూడుకున్న లిస్టు విడుదల చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ ఆవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ముగింపు సందర్భంగా పెద్ద గడియారం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. గతంలో లాటరీ ద్వారా గుర్తించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల

మిగతా 2లో..



# దేవలమ్మ నగరంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

మొదటిపేజీ తరువాయి..



అంతకుముందు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి లకు ఆలయ కమిటీ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి –లక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి– పుష్ప, రాజా గోపురం నిర్మాణ దాత బొక్క భీమ్ రెడ్డి– మంజుల, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు – సంధ్య దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆది మాహా విష్ణు స్వామిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవలమ్మ నగరం మాజీ ఎంపిటిసి సురుగు రాజమ్మ, నాయకులు పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్, ఆలయ, ఉత్సవ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల లిస్టును విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

లిస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర కనీసం వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ పట్టణంలో 2017 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్ల నిర్మాణం జరిగిందని, 2023లో వార్డుల వారిగా లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులు గుర్తించి నేటి వరకు వారికి ఇల్లు అప్పగించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## లాటరీ లో ఎంపికైన లబ్ధిదారులకే ఇస్తాం: ఆర్డీవో హామీ

ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచనలతో గతంలో లాటరీ ద్వారా ఎంపికైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తామని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ఆరు విభాగాలుగా విభజించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పనులు అప్పజెప్పి అక్కడ పనులు చేయిస్తున్నామని, ఇప్పటికే మంత్రి సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర రోడ్లు వేయడం, డ్రైనేజీ నిర్మాణం చేయడం, మంచినీళ్ల సౌకర్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పోరాట సాధన కమిటీ తరఫు నుండి మంత్రి వెంకట్ రెడ్డి, ఆర్డిఓ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా జిల్లా కన్వీనర్ దండంపెల్లి సరోజ, రైతు సంఘం జిల్లా



నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి,వెంకటయ్య, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎస్ కె. లతీఫ్, ఎండి. సుల్తాన్ భాయ్, ఎండి. నగీనా ఫాతిమా బేగం, కల్లూరి లక్ష్మి, ప్రభాకర్, బిక్షమయ్య, రవీంద్రమ్మ, రేణుక, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి శోభ..

మొదటిపేజీ తరువాయి..

కోదండ రామాలయాలలో భక్తులు వేకువజామునే చేరుకొని స్వామివార్లను దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశిగా పేరుగాంచిన ఈ పర్వదినంలో స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శియిుచుకోవాలని శాస్త్రం చెబుతున్నందునఓ ఆయా ఆలయాలలో పూజారులు సకల ఏర్పాట్లు చేశారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా స్వామివారికి ఆగమ శాస్త్ర నియమాలను అనుసరిస్తూ పూజా కైంకర్యాలు జరిపారు. అనేకమంది భక్తులు స్వామివారి విష్ణు సహస్రనామ పారాయణం చేస్తూ ఉపవాస దీక్షలు కొనసాగించారు.

**ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు :–** స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) మాధవి దంపతులు పట్టణం లోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో, వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈదులగూడా సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండ యాదగిరిరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





# విద్యా బోధనతో పాటు... పాఠశాల అభివృద్ధి కీ పాటుపడటం అభినందనీయం...!

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. వాటితో పాటు ఉపాధ్యాయులు తమ సొంత నిధులతో దాతలుగా మారి, మరికొందరు సామాజికవేత్తలను దాతలుగా మార్చి పాఠశాల అభివృద్ధి కోసం అనేక సౌకర్యాలు సమకూర్చటం



ఆదర్శనీయమన్నారు. ఇదే పాఠశాలకు చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, జి బేబీ రాణి, కే పరశురాములు, ఎం శారద భాయి , బి జనార్దన్ రెడ్డి, గూడపూరి లక్ష్మణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, జానయ్య, లక్ష్మయ్య,స్వామి, మీనా,జంగయ్య,భవాని లు, వీరితోపాటు ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, సూర్య రామారావు తదితరులు పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్, మైక్, బోరు మోటార్లు అందజేశారు. వారిని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం దాతలు కనిపిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు విద్యలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు మారుపేరని, ఇక్కడ చదువుకున్న ఎందరో ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారిలాగే ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలు నాయక్, కౌన్సిలర్లు రవి నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ భవాని, ఉపేందర్ ముంతాజ్ బేగం తావూరియా, సంతోష్ అనిత జ్యోతి ధనలక్ష్మి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**గరిడేపల్లి,జనవరి 10(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు కలెక్టర్,డీఈఓ, అధికారులు,ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి బహుమతులను అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆలోచన విధానానికి అనుగుణంగా పిల్లలు ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రయోజకులు కావాలని కొనియాడారు.పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులలో చదువుతోపాటు స్వీయ అనుభవం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు తాము పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించేందుకు స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం జరుపుకుంటారని,ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.పిల్లలు వారి వారి విధులను క్రమశిక్షణ పద్ధతిలో నడిపిస్తున్న అధ్యాపక బృందానికి,స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమానికి సహకరించిన స్కూల్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పుష్పలత, విజయకుమారి,విజయలక్ష్మి,రవి,నాగయ్య,వెంకట్ రెడ్డి,జగన్,సైదిరెడ్డి,ఎల్లయ్య, మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 11 జనవరి 2025

## యస్ వి ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు..

నడిగూడెం, జనవరి 10 ,ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలోని స్థానిక యస్ వి ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవు లను ప్రకటించిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ కాసాని ఉపేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో



హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడుతూ రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాజసేవ ప్రతి ఒక్కరి భాధ్యత

హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి) :
తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత తోటి బీదవారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించి నేటి



సమాజానికి ఆదర్శంగా అమీర్ అలీ ఫౌండేషన్ చైర్మన్ నిలుస్తున్నాడు. శుక్రవారం రహదారుల వెంబడి రాత్రిపూట నిద్రించే అనాధలకు వృద్ధులకు దుప్పట్లు భోజనం అందజేశారు.మైనారిటీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అమీర్అలీ ఫౌండేషన్ ఆనారోగ్య సమస్యలతో భాదపడే పేద మధ్యతరగతి కుటుంబాలకు చేయూతగా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం చలికాలంలో వృద్ధులకు భోజనం దుప్పటి అందజేస్తూ పలురకాల సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అమీర్అలీ మాట్లాడుతూ నాతో పాటు సమాజసేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సేవకార్యక్రమాలకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డా.జాహేద్ ,మహమ్మద్ అబ్రహార్,గడ్డం రమణయ్య ఫక్రుద్దిన్,యాసిన్, షఫీ,జాని తదితరులు పాల్గొన్నారు.

## టివిటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ

గరిడేపల్లి,జనవరి 10(ప్రజా జ్యోతి):
తెలంగాణ ఒకేషన్ ట్రైనింగ్ అసోసియేషన్ క్యాలెండర్ ని జిల్లా వైస్ ప్రెసిడెంట్ టీ.శ్రీను అధ్యక్షతన గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,జె. ప్రసన్న కుమారి ఆవిష్కరించారు.ఒకేషన్ ట్రైనర్స్ సమస్యల పరిష్కారానికి పోరాడతామని శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్, ఒకేషన్ ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎత్తిపోతల పథకం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం - బాధిత రైతులు

### ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన, వినతి పత్రాలు అందజేత

### ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ బాధిత రైతులు

చింతలపాలెం, హుజూర్ నగర్ జనవరి 10 (ప్రజా జ్యోతి) ,:
ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం వల్ల సంవత్సరానికి రెండు పంటలు పండే తమ విలువైన భూములు కోల్పోవాల్సి వస్తుందని చింతలపాలెం బాధిత రైతులు హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాలయం ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. చింతలపాలెం మండలంలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా సుమారు 150 ఎకరాలు అవసరం కాగా వెల్లటూరు గ్రామస్తులు తమ భూములను 20.25 లక్షలకు ఇవ్వడానికి ముందుకు వచ్చారు, అయితే వెల్లటూరు శివారు నుండి చింతలపాలెం గ్రామ రెవెన్యూ శివారు లోని దాదాపు 26 ఎకరాల భూములకు సంబంధించిన రైతులు సుమారు 40 మందికి పైగా తమ అభ్యంతరాలను ఆర్డీవో కువినతిపత్రం రూపంలో సమర్పించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, బాధిత రైతులు అందరం వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 2013లో శివగంగ ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా భూములు నుండి పైప్ లైన్ వేశారని, దానివల్ల 10 సంవత్సరాలుగా పంట నష్టపోతున్నామని, మళ్లీ కొత్త పథకం అంటూ అదే భూముల మీద పైప్ లైన్ రావటం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. అనంతరం హుజూర్నగర్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు షేక్ మౌలాలి, యర్రం



లక్ష్మారెడ్డి, వీరంరెడ్డి సంజీవరెడ్డి, ధనుంజయ రెడ్డి, వెంకట్ రెడ్డి, మదర్ సాబ్, కోటేశ్వరరావు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్య- సంప్రదాయలకు పెద్దపీట కృష్ణవేణి పాఠశాల

### ఘనంగా కృష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

### - స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు

భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి)
పురపాలక కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సంక్రాంతి



పండుగ సందర్భంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగ వైభవోపేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగవల్లులతో గాలిపటాలతో సంప్రదాయ ఆటలతో పల్లె సంప్రదాయ పండుగను కనులకు కట్టినట్టుగా, గొబ్బల్లితో, హారిదాసుల వేష ధారణరణలతో మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు అలరించరు. అలగే భోగి మంటలు వేశారు. తరగతుల వారిగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు స్కూల్ కరస్పాండెంట్



వంగూరి పాండు ప్రిన్సిపాల్ విశ్వనాథం చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగినది. అనంతరం పాండు మాట్లాడుతూ ఉత్తమ విద్య-సంప్రదాయలకు పెద్దపీట కృష్ణవేణి పాఠశాల అని విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితం వెలుగులమయం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ మేనేజర్ వంగురి స్వాతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడలో గ్యాడ్జెట్ జోన్ ప్రారంభం

### గ్యాడ్జెట్ జోన్ లో తక్కువ ధరలకే మొబైళ్లు

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన



గ్యాడ్జెట్ మొబైల్ జోన్ షో రూమ్ ను కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ వంటి ప్రముఖ నగరాలకు ధీటుగా మొబైల్స్ తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు తక్కువ ధరకే వినియోగదారులకు అందించేలా కోదాడలో షో రూమ్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు కొల్లువాసు, అలీమ్ లను వారు అభినందించారు. అనంతరం షో రూమ్ లో వస్తువులు కొనుగోలు చేసిన వినియోగదారులకు మొబైల్స్ లను అందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలు పై ప్రత్యేక డిస్కౌంట్లతో ఆఫర్లు ఉన్నాయని సులభ వాయిదాలలో తమ షో రూమ్ లో లభిస్తాయని వినియోగదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షమ్మి, ఉద్దండు, తాజుద్దీన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు,నాయుడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

మఠంపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండల కేంద్రంలోని వేణు గోపాల స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం లాగానే శుక్రవారం సంవత్సరం కూడా మున్నూరు కాపు,నాయుడు సంఘం ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి ఆలయంలో



పారాయణం ఉత్తరం ద్వార దర్శనం కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం గ్రామ సేవ నిర్వహించి పుర వీధులలో భజన బృందంచే అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు పురోహితులచే ఊరేగింపు నిర్వహించడం జరిగింది.తదనంతరం మహిళలచే కుంకుమపూజ కార్యక్రమం నిర్వహించి మరియు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.అదేవిధంగా అన్నదానం కార్యక్రమంను నిర్వహించడంతో పెద్దలు పిల్లలు,మహిళలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

అనంతగిరి జనవరి 10( ప్రజా జ్యోతి)

ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు ప్రణాళికలు



చేసుకోవాలని అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని గొండ్రియాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నందిపాటి సుధాకర్, ఉపాధ్యాయులు బాబు,నాంచారయ్య,సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ కృషి

అనంతగిరి జనవరి 10( ప్రజా జ్యోతి)

మండల ప్రజా సంక్షేమ అభివృద్ధికి కంకణ బద్ధులమై పనిచేస్తామని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. వాయిల సింగారం అమీనాబాద్ అనంతగిరి మొగలాయి కోట బొజ్జగూడెం తండా ఖానాపురం వెంకటరాంపురం



గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో కోదాడ నియోజకవర్గం మార్పు తీసుకొస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డిఓ సూర్యనారాయణ, తహసీల్దార్ హిమ బిందు, ఎంపీడీవో సుష్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఉమా శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగకి ఊరెళ్లేవాళ్లు జాగ్రత్తలు పాటించండి :ఎస్సై బాబు

మఠంపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి

సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంతప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి,విహారయాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీ,అపార్ట్మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మఠంపల్లి ఎస్సై బాబు ఓ ప్రకటనలో తెలిపారు.చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఈ సమయంలో మండల పరిధిలోని ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్లు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలని,దీంతో వారి వివరాలను రిజిస్టర్లు నమోదు చేసుకుని ఊరెళ్ళిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు చెప్పడం మంచిదని,ప్రజలు తమ కాలనీలో ఇల్లు పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు.



విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీలో కారులలో పెట్టడం మంచిది కాదని,ద్విచక్ర వాహనాలు కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని రోడ్లపై నిలపరాదని అన్నారు.ఇంట్లో ఉంచరాదని తమతోపాటే తీసుకెళ్లాలని ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. పని మనుషుల ఉంటే రోజు వాకిలి ఊర్చమని చెప్పాలని, టైమర్ తో కూడిన లైట్లనో ఇంట్లో అమర్చుకోవాలి అన్నారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తాచెదారం,న్యూస్ పేపర్స్,పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడతారు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని, ఆరుబయట వాహనాలను హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలని ఎస్సై కోరారు.వాచ్మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం అని సూచించారు.లేదా ఎక్కువ రోజులు ఊళ్ళకు వెళ్లేవాళ్లు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలని సలహా ఇచ్చారు.ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితమని, మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని తెలిపారు. ఏమైనా ఎమర్జెన్సీ ఉంటే 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్సై బాబు కోరారు.

## ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

### లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తాం

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

### మంత్రి కార్యాలయం ముందు ధర్నా

నల్గొండ, జనవరి 10 (ప్రజాజ్యోతి)

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18 వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు ఉధృత పోరాటాలకు సిద్ధమవుతారని సిఐటియు





జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లు, భవనాలు, సినిమా ట్రో గ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఐటియు నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నత అధికారులకు ఎమ్మెల్యేలకు,మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. అందుకోసమే పోరాటాన్ని చేస్తున్నామని అన్నారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు, మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించుకుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు. పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తు, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, ఆశ యూనియన్ నాయకులు టీ. పార్వతమ్మ, టీ. కల్పన, బి. మల్లేశ్వరి, కే. స్వర్ణ, ఎర్ర సౌజన్య, ఎస్. విజయ కుమారి, పి. ప్రేమలత, పి. రాధ, సిహెచ్. వీరభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం రావిభద్రారెడ్డి,గార్డెన్స్ లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి శాదీ,ముభారక్ (91 చెక్కులు 91లక్ష 10వేల రూపాయలు) (34లక్షలు విలువచేసే చెక్కులు పంపిణీ చేసిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన,మాటకు కట్టుబడి ప్రజా శ్రేయస్సే పరమావధిగ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.రాబోయే రోజుల్లో పేద ప్రజల కొరకు ఎన్నో పథకాలు రాబోతున్నాయని ప్రజలందరూ అట్టి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే జనవరి 26వ తేదీ నుండి నూతన రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని నిరుపేద కుటుంబాలు నూతన రేషన్ కార్డుల కొరకు తహసీల్దార్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ పోత్నాక్ ప్రమోద్ ఎండీ సలావొద్దీన్,ఎండీ మజహార్ ఎండీ సిరాజ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## గొంగిడి సునితా రెడ్డి భాష తీరు మార్చుకోల

### బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట, జనవరి 10 (ప్రజా జ్యోతి)

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యేను అవమానపరిచే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితా రెడ్డి భాష తీరు మార్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు నింపి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్న బిర్ల ఐలయ్యకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చేస్తున్న ప్రచారమే తప్ప వాస్తవాలు లేవన్నారు. ఒక బీసీ బిడ్డ పైన నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.



## మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

మల్లేపల్లి,జనవరి 10, ( ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలలో దేవరకొండ శాసన



సభ్యులు బాలు నాయక్ పాల్గొన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ షిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, హరికృష్ణ, మంగ్యా నాయక్, యం.ఏ. ఖైసర్ ఖాన్, కోట్ల జగదీష్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు మందుల యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి) :

అడ్డగూడూర్ మండలం చౌళ్లరామారం గ్రామంలో మందుల యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి బిఆర్ఎస్ అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఆయన వెంట మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి మెట్టు భాస్కర్ రెడ్డి తోట కృష్ణారెడ్డి తోట నర్సిరెడ్డి తోట భాస్కర్ రెడ్డి మందుల కిరణ్ దర్శనాల మహేందర్ తలపాక మహేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు




## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి

మఠంపల్లి జనవరి 10 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి



వారి దేవస్థానము మహక్షేత్రములో వైకుంఠ ఏకాదశి ఉత్సవములు గురువారం వివిధ సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమములు అత్యంత వైభవముగా నిర్వహించబడినవి.స్వామి వారికి అభిషేకములు,వేదమంత్రపఠనములు,నాదస్వర కచేరి,వైకుంఠ ఏకాదశి మహత్యం కార్యక్రమములు ఘనంగా జరిగినాయి.శు క్రవారం ఉదయం గం□ 5-00లకు స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనము అత్యంత వైభవముగా నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారికి ప్రాతః కాలము నుండి విశేష అర్చనలు, లక్షఆరేవత్రి పూజ మరియు స్వామి వారిని పుర వీధులలో గరుడసేవ శాస్త్రొక్తముగా దేవాలయ అర్చకులచే నిర్వహించారు.ఇట్టి ఉత్సవమునకు వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించికున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు నిమిత్తం 60మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్కుమార్, మరియు కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్,అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## సనా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

### సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, జనవరి 10( ప్రజాజ్యోతి)

కోదాడ పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శుక్రవారం విద్యార్థులకు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరై విద్యార్థినీలతో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు అన్నారు కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను భారత గ్రామీణ సాంప్రదాయాలను నేటి తరం వారికి అందించాలని కళాశాలలో ఈ సంబరాలను నిర్వహించడం అభినందనియమన్నారు. సంస్కృతిక కళ ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన తీరును ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పండుగను పురస్కరించుకొని విద్యార్థినీలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ ,తృతీయ విద్యార్థినీలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బహుమతులను అందజేశారు

ముందుగా కళాశాల డైరెక్టర్ నౌమన్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా






గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నాగ ప్రసాద్, హెచ్ ఓ డి, తదితరులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## పోచంపల్లి వ్యాప్తంగా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### – ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం

భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి)
వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న దేవాలయాలలు భక్తులతో





కిటకిలాడ్డాయి. ఈ సందర్భంగా దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం మార్కండేయ స్వామి ఆలయం ముక్తపుర్ లోని శ్రీ చెన్నకేషవ దేవస్థానం కనుముక్కులలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట పుష్పాలత మల్లారెడ్డి లక్ష్మీనారాయణ దేవస్థానం చైర్మన్ అంకం వినోద్ కుమార్ బొద్దుల సావిత్రి యాదగిరి ఆలయ ధర్మకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### – బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

మల్లేపల్లి,జనవరి 10, (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని పిల్య తండాలో కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్బంగా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ......దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, పిల్లి పరమేష్ యాదవ్, నేనావత్ శంకర్ నాయక్, రావుల వెంకటేశ్వర్లు, రమావత్ దిప్ల నాయక్,బషీర్,సురేష్, కృష్ణ,రమేష్ నాయక్,తదితరులు ఉన్నారు.



# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నేరేడుచర్ల జనవరి 10 (ప్రజా జ్యోతి)
ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నేరేడుచర్ల %ూ×% రవీందర్ మండల కేంద్రంలోని పినాకిల్ హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

రవీందర్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న మనం మూఢనమ్మకాలు నమ్మకూడదని తెలియజేశారు,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,%ూుపీ% కార్డ్ వివరాలు, %ూ్యా% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఖ్రూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు
గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని



తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.

అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు పినాకిల్ హై స్కూల్ ప్రిన్సిపల్ మదార్ గారు, పోలీస్ సిబ్బంది హెూమ్ గార్డ్ నాగరాజు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, నాగార్జున విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మల్లేపల్లి, జనవరి 10, (ప్రజా జ్యోతి):
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు కొండమల్లెపల్లి మండల పరిధిలోని వర్ధమాన గూడెం పీల్యా తండా గ్రామాల్లో





నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. వారు మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, %ూూజం% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజి ఎంపీపీలు రేఖ శ్రీధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,గోవింద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజి %ూూజం% వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజి జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్య నాయక్,మాజి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కోట్ల జగదీష్,పాక అనిల్ కుమార్, వర్దమాని గూడెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో విజయ టెక్స్ టైల్స్ ప్రారంభం

### నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె: కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి):
వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు







తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చాణిక్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని శ్రీ చాణిక్య ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను శు





క్రవారం ముందస్తుగా ప్రారంభించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, భోగి మంటలు వేసి, నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉండటంతో ముందస్తుగా పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు స్వాతి, మానస, శ్రీలక్ష్మి, రత్నకుమారి, పద్మిని, విద్యార్థులు ఉన్నారు.

## తెలుగు సంస్కృతికి ప్రతీక ముగ్గుల పోటీలు

హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి) : హాలియా ఆకాంక్ష ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు





ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినిలు ముగ్గులను తీర్చిదిద్దారు. సంక్రాంతి వైభవాన్ని సంక్రాంతి వైభవాన్ని ప్రతిబింబించాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో హరిదాసు కీర్తనలు,గంగిరెద్దుల విన్యాసాలు, పతంగులను ఎగురవేస్తూ వేసే సందడి ముగ్గులు అలరించాయి. ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలు, చెరుకు గడలు, హరిదాసు గంగిరెద్దుల చిత్రాలు పల్లె వాతావరణాన్ని గుర్తుచేశాయి.బోగి మంటల చుట్టూ తిరుగుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు ఆడి పాడారు.సంక్రాంతి ప్రత్యేకతను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రవీందర్ వివరించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.
కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ ఉపాధ్యాయులు మహమ్మద్ కరీం,నూకల సతీష్, గుండు రాజు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు సహకారం పుణ్యకార్యం

### నిరుపేదల దహన సంస్కారాల్లో మానవత్వం చాటుకోవాలి

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, జనవరి 10 ( ప్రజా జ్యోతి): దహన సంస్కారాలకు సహకారాలు అందించడం పుణ్య కార్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం బాలాజీ నగర్ లోని వైకుంఠధామం లో మార్తి. లక్ష్మీ నరసయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మార్తి శివకృష్ణ ప్రసాద్ దాతృత్వంతో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కోల్డ్ ఛాంబర్ గదులను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందార్ రావు తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వైకుంఠ దామం నిర్మాణంలో ప్రభుత్వ సహకారంతోపాటు అదనంగా అయినా భారాన్ని పుట్టగుంట రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు పుట్టగుంట రవి కిరణ్, సురేష్ కుమార్ లు సుమారు 62 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిరుపేదలకు అంతిమ సంస్కారాలు చేయడం మానవత్వం అన్నారు.ప్రతి వ్యక్తికి చివరి మజిలీ స్మశాన వాటిక అని బాలాజీ నగర్ స్మశాన వాటికలో ఇబ్బందులు కలగకుండా పుట్టగుంట. రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు బాధ్యతలు తీసుకొని నిర్వహణ చేయడం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలోనే బాలాజీ నగర్ స్మశాన వాటిక ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.అద్దె ఇంట్లో ఉండేవారు ఇబ్బందులు పడకుండా ఇటువంటి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇటువంటి పుణ్యకార్యాలకు తన సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, రాష్ట్ర



నాయకులు ఎర్నేని బాబు,ప్రముఖ వైద్యులు డాక్టర్ , రామారావు,కౌన్సిలర్ స్వామి నాయక్, రమణ నాయక్ తొండాపూ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి): ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ డా:జాస్తి సుబ్బారావు అన్నారు.శుక్రవారం కోదాడ యం యస్ జూనియర్




కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ యం.ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ ప్రముఖ వైద్యులు డా:జాస్తి సుబ్బారావు ముందుగా సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన గావించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,మనిషిని మనిషిగా గౌరవించాలని అన్నారు.పట్టుదలతో ఏదైనా సాధింప వచ్చని,విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన విషయాల పట్ల పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.ఈ నాడు యువత గంజాయి,మత్తు పదార్థాల కు బానిసలు అవుతున్నారని వాటి నివారణకు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,యాజమాన్యాలు అవగాహన కల్పించాలన్నారు.వ్యాయామానికి ప్రతి ఒక్కరూ సమయం కేటాయిస్తే మనిషి పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,సీ ఈ ఓ యస్ యస్ రావు,శ్రీ సాయి వికాస్ డిగ్రీ తేజా ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పి.గంగాధర్,యాదగిరి రెడ్డి,అధ్యాపకులు పాషా, వీరస్వామి,వెంకటరెడ్డి,%ఓ%.శ్రీనివాసరావు,%ఎ%.శ్రీనివాస







రావు,రహీమ్,ఇనుద్దీన్,కల్పన,సునీత సిబ్బంది బ్రహ్మం,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.కళాశాల నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి బహుమతులు అందజేశారు. అతిధులని విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులు అలరించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# శిక్షణతో విద్యార్థులు మంచి పేరు పొందాలి

### – వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ హరిప్రసాద్

భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి) మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో “శీతాకాల ప్రత్యేక శిబిరం” మున్సిపాలిటీలోని ముక్తాపూర్, చింతబావి గ్రామాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్-ఎస్ చైర్మన్ హరిప్రసాద్ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలలో ప్రారంభ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, విశిష్ట అతిథిగా ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ నరసింహ గౌడ్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఉద్దేశము, ఉపయోగాలు, వాలంటీర్స్ శిక్షణ శిబిరంలో చేయవలసిన పనుల గురించి తెలియజేయడం జరిగింది. అలాగే వాలంటీర్లు శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు విద్యార్థులు మంచి పేరు తేవాలని వైస్ ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ ఇటమోని నరేందర్, సోషల్ ఆర్గనైజర్ కొండమడుగు రాజు ఇడమోని అంజయ్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు కుక్కలి మహేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దుర్గం సాయి వర్ధన్, వి.జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 11 జనవరి 2025

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి):

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు షేక్ రాజా మహమ్మద్, కె, శ్రీనివాసులు, షేక్ జిలాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా



పట్టణంలోని ఆటో డ్రైవర్లకు సలహాలు సూచనలు తోపాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటలలో పరిమితికి మించి ప్రాయనికులను ఎక్కించరాదని డ్రైవర్ కు రెండు వైపులా ప్రయాణికులను కూర్చోబెట్టరాదని హెచ్చరించారు. తప్పనిసరిగా వాహన పత్రాలను కలిగి ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఆటోలను కండిషన్ చెక్ చేసుకోవాలని ఐ వైఫై ఆటోలను నడపరాదని సూచించారు. అనంతరం చెక్పోస్ట్ నుండి కోదాడ యూనిట్ ఆఫీస్ వరకు జాతీయ రహదారుల మాసోత్సవం సందర్భంగా ఆటో ర్యాలీనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ప్రయాణికులు చెక్పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

గరిడేపల్లి,జనవరి 10(ప్రజా జ్యోతి):

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశిని జరుపుకున్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పీఠం వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు



ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుని ఉత్తర ద్వారం గుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మండాది వెంకయ్య,ముత్యాల్, గురుస్వామి,బాలకృష్ణ, నవీన్,రాము,కృష్ణారెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కబడ్డీ వాలీబాల్ క్రీడలు

నాగారం డిసెంబర్ 10 ప్రజా జ్యోతి.

నాగారం మండల కేంద్రంలో క్రాంతి యువత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రెండో రోజు శుక్రవారం కబడ్డీ, వాలీబాల్, మరియు క్రికెట్, క్రీడోత్సవాలు రసవంతంగా నువ్వా నేనా అనే రీతిలో కొనసాగుతున్నాయి. ఇరు జట్లు హెూరాహెూరీగా తలబడుతున్నాయి. ఈ సందర్భంగా క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ గెలుపు, ఓటమి,సమానంగా క్రీడాకారులు స్వీకరించాలని అన్నారు. నేటి యువత బాగా చదువుకొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించి సమాజంలో ఒక స్థాయిలో నిలబడాలనేదే క్రాంతి యువజన సంఘం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం సభ్యులు, వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామ ప్రజలు, యువకులు, క్రీడా అభిమానులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయుల ఇబ్బందులు విద్యార్థులు తెలుసుకునే అవకాశం

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.. మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్

కోదాడ టౌన్ ,జనవరి 10 (ప్రజా జ్యోతి):

ఉపాధ్యాయుల ఇబ్బందులు విద్యార్థులు తెలుసుకోవాలంటే ఒకరోజు విద్యార్థులే ఉపాధ్యాయులు కావాలి అని ఎంఈఓ సలీం షరీఫ్





అన్నారు.శుక్రవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల చేత స్వయం పరిపాలన నిర్వహణ, విద్యార్థులే ఉపాధ్యాయులుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ గారు పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా నిర్వహణ చేయటం వలన, బోధనలో తరగతి నిర్వాణలో పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులు అధికారులు ఎదుర్కొనే ఇబ్బందులను ,సాధక బాదకాలను స్వయంగా నేడు విద్యార్థులు తెలుసుకున్నారు.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మొత్తం 120 మంది విద్యార్థులు వివిధ వేషధారణలో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని, నిర్వహణ చేసినారు. వారి బాధ్యతలను, నిర్వహణ, సామర్థ్యా %వఞ%లను గుర్తించి, నైపుణ్యం గల విద్యార్థులను వన్డే బెస్ట్ టీచర్స్ గా ఎంపిక చేసి, విద్యార్థి అధికారులుగా వేషధారణ చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహన కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ముఖ్య అతిథిగా పాల్గొని లిముఫ్తి ఉల్ ఉలూం మదర్స ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి):

యాదగిరిగుట్ట లో ముఫ్తి ఉల్ ఉలూం,మదర్స ప్రారంభం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య



అతిథిగా,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు గ్రంధా లయం,చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,విద్యార్థులు ధార్మిక,చదువులతో పాటు ఆధ్యాత్మికంగా కూడ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.అలాగే చిన్నతనంలో నే తల్లిదండ్రులను వదిలి పాఠశాల కు ఖురాన్ కంఠస్తం చేయడం మాములు విషయం కాదని అన్నారు.అదే విధంగా ఇటువంటి పవిత్రమైన కార్యక్రమం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని



తన జన్మ ధన్యమైందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎండీ తాహిర్ అలీ,అక్తర్ సబ్ ఇమ్రాన్ఎండీ,అతిఫ్ సహాబ్. షైక్ అఫ్జల్,ఎండీ,అస్గర్ అలీ సహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు అందజేయాలి

## సిఐటియు ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి జనవరి 10 ( ప్రజా జ్యోతి )

ఆశ వర్కర్లకు 18 వేల రూపాయలు అందజేయాలని సిఐటి ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న శుక్రవారం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని,50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మట్టి ఖర్చులు 50, వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ అయితే 5 లక్షలు ఇవ్వాలని తదితర అంశాల పైన ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆశ వర్కర్ల సమస్యల అసెంబ్లీలో చర్చించాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జీపుజాత కూడా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొండ వాణి , కార్యదర్శిగా సంద్రగోని సంధ్య, రాజేశ్వరి, శిగ విజయలక్ష్మి, తుమ్మల నాగలక్ష్మి, ఆదిమల్ల పద్మ, జానకమ్మ, జయమ్మ, భాగ్యమ్మ, నీరజ, లత,సైదమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఎంపీ చామలను విమర్శిస్తే సహించం

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆరూరు శ్రీశైలం ప్రజాపతి హెచ్చరిక



సంస్థాన్ నారాయణపురం, జనవరి 10, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ నాయకుడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి విమర్శించడం పట్ల యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆరూరి శ్రీశైలం ప్రజాపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రావుల శ్రీధర్ రెడ్డి కేటీఆర్, హరీష్ రావుల మెప్పు కోసం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించాడన్నారు. బిఆర్ఎస్ నేతల మోచేతి నీళ్ళ తాగుతూ ఇష్టం వచ్చినట్లు కాంగ్రెస్సు ఎంపీ చామలను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నేతలు అభివృద్ధి పనులు చేయలేక పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచి సంవత్సరం లోనే అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత అందించడంతోపాటు, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అన్నారు. పదేళ్ళ అధికారంలో ఉన్న 50వేల ఉద్యోగాలను ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ నేడు నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కూలీలు పేదల కోసం పనిచేస్తుంటే సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. మరోసారి కాంగ్రెస్ ను, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని బిఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి విమర్శిస్తే అతని బండారాన్ని మొత్తం బయట పెడతామని, ఇంట్లో నుంచి కూడా బయటకు వెళ్ల లేదని ఆరూరి శ్రీశైలం ప్రజాపతి హెచ్చరించారు.

## మాతృశ్రీ పాఠశాలలో సంక్రాంతి పండగ వేడుకలు

చింతపల్లి జనవరి 10 (ప్రజాజ్యోతి) సంక్రాతి పండగ సెలకవులు రావడంతో ముందోస్తుగా విద్యార్థిని, విద్యార్థులకు పలు పాఠశాలల్లో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించారు. దీంతో పాఠశాలల్లో పండగ



వాతావరణం నెలకొంది. చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న మాతృశ్రీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు గాలపటాల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అంజన్ గౌడ్ తెలిపారు. ముందోస్తుగా సంక్రాంతి సెలవులు రావడంతో పాఠశాలలోను సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సనా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ టౌన్, జనవరి 10 ( ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని విద్యార్థినీలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్న ముగ్గుల పోటీలను తిలకించి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థినీలకు అందించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ముందుగా కళాశాల డైరెక్టర్ నౌమన్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్ వార్డు కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, కర్రి శివ సుబ్బారావు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నాగ ప్రసాద్, బాల్ రెడ్డి హెచ్ ఓ డి, తదితరులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.





# కామ్రేడ్ లచ్చయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

గరిడేపల్లి,జనవరి 10(ప్రజా జ్యోతి): కామ్రేడ్ లచ్చయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో కామ్రేడ్ నందిపాటి లచ్చయ్య సంస్మరణ సభ



కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చయ్య ఎర్రజెండా నాయకత్వంలో దోపిడీ పీడనలేని సమాజాన్ని స్థాపించటం కోసం అలుపెరగని పోరాటం చేసిన నాయకుడు అని కొనియాడారు. అరాచక శక్తుల ఆగడాలను ఎదిరించి తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యునిస్ట్ గా బ్రతికి ప్రజా సమస్యల పరిష్కారంలో పేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పించడంలో ఎనలేని కృషి చేశారు. అందె నర్సయ్య, సుందరి బసవయ్య ల హత్య అనంతరం గ్రామంలో పార్టీని నిలబెట్టటంలో లచ్చయ్య కృషి మరవలేనిదన్నారు. సిపిఎం పార్టీని అభివృద్ధి చేయటమే కాకుండా తన కుటుంబ సభ్యులను ఎస్ఎఫ్ఐ,ప్రజా నాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించరని తెలిపారు. పూటకో పార్టీ మారుతున్న రోజుల్లో రెండు పర్యాయాలు వార్డ్ సభ్యునిగా గెలిచి కడవరకు కమ్యూనిస్ట్ గా పొనుగోడు ప్రజలకు ఎనలేని సేవలందించారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ మళ్ళీ గ్రామంలో ఎర్రజెండాకు పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పారెపల్లి శేఖర్ రావు,కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు కోడమగుండ్ల నగేష్,దండా వెంకట్ రెడ్డి,మేకనబోయిన శేఖర్, మండల కార్యదర్శి షేక్ యాకుబ్,జిల్లా రూరల్ కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి,కమిటీ సభ్యులు బోయిల్ల అర్జున్,తుమ్మల సైదయ్య,షేక్ వలి,బొల్లెపల్లి శ్రీను,సిపిఐ నాయకులు బాదే నరసయ్య,నందిపాటి మట్టయ్య గ్రామ శాఖ నాయకులు వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదర్స్ లాప్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మిర్యాలగూడ,జనవరి 10, ( ప్రజాజ్యోతి ) పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న మదర్స్ లాప్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు రంగులతో కూడిన ముగ్గులు వేయడంతోపాటు భోగి మంటలు వేసి హరిదాసు కీర్తనలు పాడుతూ,పలు రకాల వేషధారణలతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పొదిలి శ్రీజ మాట్లాడుతూ తెలుగు వారి ముఖ్య పండుగలలో సంక్రాంతి పర్వదినం ప్రత్యేకమైనదని మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే గొప్ప పండుగని అన్నారు. గ్రామీణ వాతావరణం లో అత్యంత ఆనందంగా కోలహలాతో జరుపుకునే సంక్రాంతి పండుగ పర్వదిన విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తమ పాఠశాలలో ప్రతి ప్రత్యేక సందర్భాలలో విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వారిలో సృజనాత్మకమైన ఆలోచనలు మెరుగుపడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గులపోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రేమలత, ఉమా, ప్రశాంతి, రాణి, శిరీష, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.






ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శనివారం, 11 జనవరి 2025

## బాధిత కుటుంబానికి మిల్లర్ మాశెట్టి శ్రీనివాస్ ఆర్థిక సహాయం

మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులుగా మారిన దాసరి సతీష్



కుటుంబానికి గాంధీ నగర్ లోని పెద్ద వెంకటరమణ రైస్ మిల్ యాజమాన్యం మాశెట్టి శ్రీనివాస్ శుక్రవారం పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితుడు దాసరి సతీష్ పరిస్థితిని కాంగ్రెస్ యువజన నాయకుడు ఊరే రామకృష్ణ (ఆర్కే) మిల్లు యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటంతో స్పందించిన వారు ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చారు. బాధ్యత కుటుంబం, నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గూడపూరి శ్రీనివాస్, ఉబ్బపల్లిరాజశేఖర్ ,మంద శ్రీనివాస్, మిల్లు కార్మికులు రంజాన్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ స్టడీ మెటీరియల్ పంపిణి

భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి) మండలంలోని ఇంద్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో మాజీ సర్పంచ్ బండి కృష్ణ స్థాపించిన బండి దయాకర్




చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచిగా చదువుకొని గ్రామ ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు గురునాథం నాయకులు బండి శేఖర్ రెవెల్లి అశోక్ తోట మహేష్ కందాల శ్రీకాంత్ గడ్డం పవన్ మకోలు ప్రవీణ్ ఉపాధ్యయులు వందన హనుమంత్ రెడ్డి ఎండి. యూసఫ్ శ్రీహరి అప్జల్ హున్నిసా బేగం అనురాధ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, జనవరి 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈ శిక్షణ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించాడు. 40 మంది మహిళలకు 90 రోజులపాటు కుట్టు లో శిక్షణను ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేత మందుగుల బాలకృష్ణ, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచంద్ర స్వామీజీ, కేంద్ర సంచాలకు రాలు లావణ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన యువకుడికి 14 రోజుల రిమాండ్

మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ): ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంకం కలిగించి, దాడి చేసిన యువకుడికి శుక్రవారం మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు టూ టౌన్ సిఐ పి. నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత



నెల 18వ తేదీ నాడు మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో ప్లాట్ ఫాం – 3 పై బస్ డ్రైవర్ గండికోట శ్రీనివాస్ ప్రయత్నిస్తుండగా, అప్పటికే ప్లాట్ఫారంపై నునావత్ అఖిల్ అనే యువకుడు తన బైకును అడ్డంగా పార్క్ చేసి ఉండటంతో బైకు తొలగించాలంటూ డ్రైవర్ చెప్పడంతో అఖిల్ నానా దుర్భాషలాడుతూ డ్రైవర్ తో ఘర్షణకు దిగి, ఆపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని తెలిపారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం అఖిల్ ను మిర్యాలగూడ కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ లక్ష్మణ్, సమద్, రైటర్ అక్బర్, రామకృష్ణ,నరేష్ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఏకే ఫౌండేషన్ విరాళం

హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని మిర్యాలగూడ ప్రధాన రహదారి పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు తీసుకోవాలని ఇట్టి నివారణ కోసం డివైడర్లు భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పోలీసులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హాలియా పట్టణంలోని




ఆంజనేయ రైస్ ఇండస్ట్రీస్, మీనాక్షి హెూటల్ తదితర ప్రాంతాల్లో రద్దీ కారణంగా పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని దీంతో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్ బోర్డులు ఏర్పాటు భారీకేడ్లు డివైడర్లు ఏర్పాటు కోసం ఏకే ఫౌండేషన్ తరపున రూ.10వేల రూపాయలను హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డికి అందజేశారు.తక్షణమే ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ఇట్టి విషయంపై ఆర్ అండ్ బి నేషన్ హైవే అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోణాల శివయ్య, తుమరుగోటి రమేష్,మన్నెం కోటి, రావుల రాము యాదవ్,అనిల్, వల్లాల శివ పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,జనవరి,10(ప్రజాజ్యోతి): మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బుష్పాక కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు మానవత దృక్పథంతో తన వంతు సహాయంగా పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపు యాదయ్య ,నల్లపు బాలరాజు, గడ్డి శ్రీశైలం, కీత హరి, నల్లగాస్ ఎల్లయ్య, నిల్వల నరేష్, బలుసుల లక్ష్మయ్య, రజనీకాంత్, దుబ్బ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## బత్తుల ఉషయ్య జన్మదిన సందర్భంగా 200 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం

నార్కట్ పల్లి జనవరి 10 ( ప్రజా జ్యోతి) నిత్యం మండల కేంద్రంలో నిరుపేదలకు, మరియు నిస్సహాయులకు,



బాటసారులకు మన స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అటువంటి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదిన సందర్భంగా తానే స్వయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం మాజీఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేత గాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, తిరుగుడు రవి యాదవ్, దైద నాగరాజు, పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి జనవరి 10 ( ప్రజా జ్యోతి ): కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు మరియు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నకిరేకల్ శాసనసభ్యులు



వేముల వీరేశం వీరాభిమాని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య వేడుకలు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సత్తయ్య యాదవ్, మాజీఎంపీటీసీల ఫొరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, గాయం శ్యామ్ సుందర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి,యానాల రాంరెడ్డి, సట్టు సత్తయ్య, జేరిపోతుల భరత్ గౌడ్, గడుసు శశిధర్ రెడ్డి, నేతగాని కృష్ణ, జిల్లా పృథ్వీరాజ్, సామ కొండల్ రెడ్డి, బకరం జానీ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, పాల్గొన్నారు.

## తొగర్రాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉత్తం ఫలితాల కోసం కృషి

కోదాడ టౌన్, జనవరి 10 (ప్రజా జ్యోతి): జనవరి 10, కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల భయాందోళ చెందకుండా పరీక్షలు దీటుగా మనోధైర్యంతో సుజనాత్మకంగా ఆలోచించే విధంగా పదో తరగతి విద్యార్థులకు 10/10 గ్రేడ్ సాధించుటకు విద్యార్థిని విద్యార్థులను క్రమశిక్షణ సత్ప్రవర్తనతో మోటివేషన్ క్లాసులు చిట్టెం అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకొని విద్యార్థులకు భయాందోళన దూరం ఫోన్ చేసిన మోటివేషన్ క్లాస్ చెప్పిన చిట్టెం అనిల్ కు పాఠశాల తరపున విద్యార్థుల తరఫున ప్రధానోపాధ్యాయులు హరి కిషన్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు..10 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల భయాన్ని తొలగించుటకు మరియు 10/10 గ్రేడ్ సాధించుటకు స్టూడెంట్స్ ను సన్నద్ధ.పరుచుటకు మోటివేషన్ చేయుటకు చిట్టెం అనిల్ జ్స్ను తొగర్రై నందు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి కిషన్ కుమార్ పాఠశాల సిబ్బంది సాజిద్ అలి. లిక్కి అంజయ్య.యజ్ఞని. లక్మి గారు మస్తాన్ గారు. ఆడమ్ కుమార్ పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

శనివారం, 11 జనవరి 2025

## జీనియస్ పాఠశాల లో ఘనంగా ముగ్గుల పోటీలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని జీనియస్ పాఠశాల లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి విద్య సంస్థ ల చైర్మన్ డా,సూర్యనారాయణ రెడ్డి





మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని, విద్యార్థినుల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతిబింబాలు ముగ్గులు అని అన్నారు. వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయని, విద్యార్థినిలు,ఎవ్వరికీ భయ పడుకుండ, ప్రస్తుత మున్న సమాజంలో అన్ని రంగాల్లో ముందుండి తమ వ్యక్తిగత జీవితంలోనే కాకుండా దేశ ఉజ్వల భవిష్యత్తు కు అండగా ఉండాలని వారు అన్నారు. అలాగే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ స్వర్ణ లత ఏ ఓ, రవి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ భవిత స్కూల్లో ముగ్గుల పోటీలు

నల్గొండ జనవరి 10(ప్రజా జ్యోతి): భారత్ భవిత స్కూల్లో ముగ్గుల పోటీలు సంక్రాంతి పండగసందర్భంగా పానగల్ రోడ్ లోని భారత్ భవిత స్కూల్లో ముగ్గుల పోటీలు






నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో అందమైన ముగ్గులను వేసి వారి ప్రతిభ కనబరిచారు. హై స్కూల్ విభాగంలో మొదటి బహుమతి రుష్మిత, రెండవ బహుమతి ఎస్ ప్రసన్న. ప్రైమరీ విభాగంలో మొదటి బహుమతి దేవిక, రెండవ బహుమతి సింధు, స్పెషల్ ప్రైస్ అలేఖ్యకు పాఠశాల కరస్పాండెంట్ మోదుగు సత్తిరెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు నాగయ్య సుధాకర్ నాగేందర్ మౌలానా ఉమా విజయలక్ష్మి అనిత సుమలత పుష్పలత సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా ముత్తినేని కోటేశ్వరరావు నియామకం

అనంతగిరి జనవరి 10( ప్రజా జ్యోతి)
కబడ్డీ అసోసియేషన్ అనంతగిరి మండల అధ్యక్షుడిగా ముత్తినేని కోటేశ్వరరావు నియామకమయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అసోసియేషన్ జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన హడక్ కమిటీ అధ్యక్షుడు భూలోకరావు, కర్తయ్య మధు ఆధ్వర్యంలో ముత్తినేని కోటేశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి బి రామకోటి, వైస్ ప్రెసిడెంట్ మల్లెపల్లి నరేష్, కుక్కల కిరణ్ బి గన్న, బాబు నాయక్, సుంకరి బిక్షం, కోశాధికారి కోటేశ్వరావు, బాలాజీ, కోటేశ్వరరావు, మధు, ప్రేమ్ చందు, ఏపూరి సతీష్ కార్యవర్గ సభ్యులు చిలివేరి శీను, నాగార్జున, ఆరేళ్ల నరసింహను, చైర్మన్ బెక్కం చంద్రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. కబడ్డీ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి

భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి)
ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమ షేక్ జయంతి,శుక్రవారం రోజున,భువనగిరి పట్టణం లోని మదిన ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన



మండల,విద్య శాఖ అధికారి నగవర్ధన్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి తమ భవిష్యత్తును ఉద్వేగ మార్చుకోవాలని వారు అన్నారు. విద్యార్థులు ఫాతిమా షేక్ అడుగుజాడల్లో నడిచి వారు నేర్పిన పాఠాలను అనుసరించి తమ విద్య ప్రతిభ ను కనబరచాలని విద్యార్థు లను సూచించారుప్రభుత్వం ఫాతిమా,షేక్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది తద్వారా విద్యార్థులు ఫాతిమా షేక్ గురించి నేర్చుకోవాలని ఈ కార్యక్రమానికి ఒక ఉద్దేశం . సీనియర్ జర్నలిస్టు,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ శేక్. హమీద్ పాశ మాట్లాడుతూస్త్రీ స్త్రీల విద్య కోసం విశేష కృషి చేసిన,ఫాతిమా షేక్ అని. ఆమె త్యాగం మరియు శ్రద్ద మరియు స్త్రీ విద్య పట్ల గల అంకిత భావం భారతీయ మహిళలకు మార్గదర్శకం అని తెలిపారు. జోతిబా పూలే పోరాడుతున్న కులతత్వ%శీ% మరియు బ్రాహ్మణ వ్యతిరేక చర్యల కారణంగా జ్యోతిబా పులే మరియు ఆయన భార్య సావిత్రి భాయ్ పూలే ను పూలే తండ్రి తన ఇంటి నుండి బహిష్కరించినప్పుడు, ఫాతిమా షేక్ మరియు వారి అన్న ఉస్మాన్ శేక్ వారిని తమ ఇంట్లో ఆశ్రయమిచ్చారన్నారు. ఫాతిమా షేక్ ఇంట్లోనే ఫులే దంపతులు మహిళల




కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫాతిమా శేక్ గ్రామాలకు వెళ్లి ఆడపిల్లలకు విద్యను అందించడానికి అక్కడి ప్రజలను ప్రేరేపించారని. తరువాత, అదే పాఠశాలలో దళితులు కూడా బోధించబడ్డారని తెలిపారు. వర్ణ వ్యవస్థ,కుల అహంకారం అధికంగా ఉన్న ఆ నాటి సమాజ%శీ%లో సాంఘిక సమానత్వ,సాధన,స్త్రీ విద్య వ్యాప్తి కోసం సావిత్రి భాయి పూలే చేస్తున్న కార్యక్రమాలలో ఫాతిమా షేక్ తన సంపూర్ణ సహకారం అందించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానఉపాధ్యాయురాలు,వహీదా జర్నలిస్టు ఎండీ సుజావోద్దీన్, సమీ,హాజి ఇతర, ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠశాలకు బోధనభ్యాసన సామాగ్రి అందజేత

నాంపల్లి, జనవరి,10(ప్రజా జ్యోతి): నిర్వాణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వనం మహేష్, ప్రధాన కార్యదర్శి వంగర భరద్వాజ్, చీదేటి విజయ్ రెడ్డి,మంచికంటి వంశీ సభ్యులు, ఇతర ఎన్నారై సభ్యుల సహకారంతో



ప్రాథమికోన్నత పాఠశాల దామెర కు రూ.50 వేలు విలువైన పాఠశాల ఉపయోగకర సామాగ్రి, బోధనాభ్యసన ఉపకర సామాగ్రి, మైక్ సెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య,రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల,శ్రవణ్, శిరీష, రవి, నిర్వాణ స్వచ్ఛంద సంస్థ ఎన్నారై ప్రతినిధులు,సంస్థ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ హై స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు...

నార్కట్ పల్లి జనవరి 10 ( ప్రజా జ్యోతి
ఊ నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలంలోని కాకతీయ హై స్కూల్ లో ముందస్తుగా విద్యార్థులు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. ముందుగా భోగి మంటలు వేసుకుని భోగి పండ్లు పోశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీని నిర్వహించినారు. విద్యార్థులు రంగురంగుల పతంగులు ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు మన పండుగల వ్యవహారాలన్నీ విద్యార్థులకు బావి పౌరులకు తెలవాల్సిన ఆవశ్యకత ఉందని అందరూ ఈ పండుగలలో మమేకమై మన సాంప్రదాయాలను కాపాడాలని ఆకాంక్షించి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి రంగురంగుల ముగ్గులు వేసి చూపర్లను ఆకట్టుకున్న విజేతలకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ముధం స్వప్న నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్,పుల్లెంల,అచ్చాలు గౌడ్,గాయం శ్యాంసుందర్ రెడ్డి ,పాశం శ్రీనివాస్ రెడ్డి, సిగ విష్ణు గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి,చింత శరత్,పాఠశాల కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్,ఉపాధ్యాయులు రాంబాబు,కళ్యాణ్ సోమనబోయిన సత్తయ్య లక్ష్మి స్వప్న సుచరిత జోత్స్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

